ADMISSIONS ARE IN PROGRESS 2024-25
Secretary & Correspondent
Bikki Venkateshwarlu
M.Sc (Physicis), M.Ed.
Join your kids with us & Empower their Academic Excellence with Ethical Foundations
INDIRA VIDYALAYA
Nursery to VII class, English Medium
Near Bodrai, Mahabubabad.
Cell: 9701912300, 9705412300

దిన పత్రిక
# తొలి సమయం
వాస్తవమే గమ్యం.. గమనం...

సంపుటి : 01 సంచిక : 348 ఆదివారం 15-12-2024 ఎడిటర్ : వేముల అయోధ్య రాములు పేజీలు : 4 వెల : 5 రూ/..

## ఢిల్లీ నేరాలకూ రాజధానిగా మారింది

- అమిత్ షాకు కేజ్రీవాల్ లేఖ
- డ్రగ్స్ నేరాలు 350 శాతం పెరిగాయని ఆందోళన



**హైదరాబాద్, డిసెంబర్ 14:**
ఢిల్లీలో పెరుగుతున్న నేరాలపై కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాకు ఢిల్లీ మాజీ సీఎం, ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్ లేఖ రాశారు. ఢిల్లీ నేరాలకు కూడా రాజధానిగా మారిందని ఆ లేఖలో ఆందోళన వ్యక్తం చేశారు. ఢిల్లీలో డ్రగ్స్ నేరాలు 350 శాతం పెరిగాయన్నారు. మహిళలపై నేరాలు, హత్యల్లో ఢిల్లీదే మొదటి స్థానమన్నారు. ఢిల్లీలో బాంబు బెదిరింపులు నిత్యకృత్యంగా మారాయన్నారు. బాంబు బెదిరింపుల కారణంగా విద్యార్థుల తల్లిదండ్రులు భయపడుతున్నారని పేర్కొన్నారు. ఢిల్లీ శాంతిభద్రతలపై తక్షణమే చర్చలు జరపాలని డిమాండ్ చేశారు. శాంతిభద్రతల సమస్యను వివరించేందుకు తనకు అపాయింట్ మెంట్ ఇవ్వాలని కోరారు. భారత్‌లోని మెట్రో నగరాలతో పోలిస్తే ఢిల్లీలోనే అత్యధికంగా నేరాలు జరుగుతున్నాయని విమర్శించారు. నేరాల కారణంగా ఢిల్లీకి 'రేప్ క్యాపిటల్', 'క్రైమ్ క్యాపిటల్' అనే కొత్త పేర్లు వస్తున్నాయన్నారు.

# దేశ ఐక్యతకు రాజ్యాంగమే ఆధారం

- భారత రాజ్యాంగానికి 75 ఏళ్లు పూర్తి
- ఇది యావత్ దేశం గర్వపడే క్షణాలు
- దేశాభివృద్ధిలో మహిళల పాత్ర ఎనలేనిది
- ప్రధాని మోదీ కీలక వ్యాఖ్యలు



## దానిని దెబ్బతీసేందుకు విషబీజాలు

న్యూఢిల్లీ, డిసెంబర్ 14: భారత రాజ్యాంగం ఎన్నో దేశాలకు స్ఫూర్తిగా నిలిచిందని ప్రధాని మోదీ అన్నారు. ఎందరో మహానుభావులు కలిసి మన రాజ్యాంగాన్ని రచించారని చెప్పారు. రాజ్యంగాన్ని ఆమోదించి 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా లోక్‌సభలో నిర్వహించిన ప్రత్యేక చర్చలో మోదీ మాట్లాడారు. ప్రజాస్వామ్య పండుగను ఘనంగా నిర్వహించుకుంటున్నామని, ఇవి దేశం గర్వపడే క్షణాలని అన్నారు. "దేశాభివృద్ధిలో మహిళల పాత్ర ఎనలేనిది. దేశ అధ్యక్షురాలిగా ఆదివాసీ మహిళ ఎన్నికయ్యారు. మహిళలకు అన్ని రంగాల్లోనూ గౌరవం దక్కాలి. మన రాజ్యాంగం మహిళలకు అన్ని విధాలుగా అండగా నిలిచింది. దేశం అభివృద్ధి చెందాలని ప్రతి ఒక్కరూ కోరుకుంటున్నారు. ఈ దేశాన్ని వికసిత్ భారత్‌గా మార్చాలి. ప్రజల మధ్య ఐకమత్యం దేశాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తుంది. భిన్నత్వంలో ఏకత్వం మనదేశ గొప్ప విధానం. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత స్వార్థపరుల వల్ల అనేక కష్టాలు పడ్డాం. బానిస మనస్తత్వంతో ఉన్నవాళ్లు దేశాభివృద్ధికి ఆటంకం కలిగించారు. దేశ ఐక్యతను దెబ్బతీసేందుకు కొందరు విషబీజాలు నాటారు" అని మోదీ అన్నారు. ఉపాధిని వెతుక్కుంటూ పేదలు పలు ప్రాంతాలకు వెళ్తారని, పేదలకు ఇబ్బంది లేకుండా 'వన్ నేషన్ - వన్ రేషన్ కార్డ్' విధానాన్ని తీసుకొచ్చామని చెప్పారు. "పేదలు ఎక్కడున్నా రేషన్ సులువుగా తీసుకోలగాలి. ఆయుష్మాన్ కార్డు ద్వారా ఉచితంగా వైద్య చికిత్స అందిస్తున్నాం. డిజిటల్ ఇండియా దిశగా దేశాన్ని ముందుకు తీసుకెళ్తున్నాం. మన రాజ్యాంగం అన్ని భాషలను గౌరవించింది. రాష్ట్రాల మాతృభాషల అభివృద్ధికి అనేక కార్యక్రమాలు చేపట్టాం. మాతృభాషలో చదివిన పిల్లల్లో సమగ్ర వికాసం సాధ్యపడుతుంది" అని మోదీ అన్నారు. "మన రాజ్యాంగ ఔన్నత్యాన్ని దెబ్బతీసేందుకు, రాజ్యాంగ నిర్మాతల కృషిని మట్టిపాలు చేసేందుకు కాంగ్రెస్ పార్టీ ప్రయత్నించింది. భిన్నత్వంలో ఏకత్వ భావనను ఆ పార్టీ అర్థం చేసుకోలేదు. రాజ్యాంగ శక్తి, ప్రజల ఆశీర్వాదం మాకున్నాయి. మా పరిపాలన చూసి ప్రజలు మూడు సార్లు మాకు అధికారం ఇచ్చారు. ఎన్ని కష్టాలు వచ్చినా రాజ్యాంగ పరిరక్షణకు ప్రజలు అండగా నిలిచారు. ఈ దేశాన్ని ఒకే కుటుంబం 55 ఏళ్లపాటు పాలించింది. ఆ కుటుంబం ఈ దేశానికి అనేక విధాలుగా నష్టం కలిగించింది. 1947 నుంచి 1952 వరకు ఎన్నికైన ప్రభుత్వం మనకు లేదు. ఆ సమయంలో ఆ కుటుంబం ఈ దేశానికి చేసిన నష్టం అంతా ఇంతా కాదు. రాజ్యాంగాన్ని ఖూనీ చేసేందుకు అనేక విధాలుగా ప్రయత్నించారు. రాజ్యాంగ మార్పుపై రాష్ట్రాల సీఎంలకు నెహ్రూ లేఖలు రాశారు. ఆయన తప్పు చేస్తున్నారని అప్పటి స్పీకర్ రాజేంద్ర ప్రసాద్ చెప్పారు. ఎంతోమంది పెద్దలు సలహాలు ఇచ్చినా నెహ్రూ వినలేదు. రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీసేందుకు అనేకసార్లు ప్రయత్నించారు" అని మోదీ వ్యాఖ్యానించారు.

## చిత్తశుద్ధితో గురుకులాల ప్రక్షాళన

- గురుకులాల ప్రక్షాళన కోసం ప్రభుత్వం సిద్ధం
- ప్రతి నెల 10లోపు విద్యా సంస్థలకు నిధులు
- ఇటీవలే గురుకులాల డైట్ ఛార్జీలు పెంచాం
- గురుకుల పాఠశాలను సందర్శించిన సీఎం
- గురుకులాలు, సంక్షేమ హాస్టళ్లలో కామన్ డైట్ ప్రారంభం



**తొలి సమయం హైదరాబాద్, డిసెంబర్ 14:** ఇటీవలే గురుకులాల డైట్? ఛార్జీలు పెంచాం. గురుకులాల బాట కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాం. ప్రైవేటు స్కూళ్ల విద్యార్థులు గురుకులాల విద్యార్థుల కంటే ఎక్కువనే భావన ఉంది. గురుకులాలు అంటే బహుముఖ ప్రతిభకు కేంద్రాలు అనే గుర్తింపు తీసుకురావాలి. గురుకులాల వ్యవస్థను పీవీ నరసింహారావు హయాంలో తీసుకొచ్చారు. టీజీపీఎస్సీ ఛైర్మన్? బుర్రా వెంకటేశం ఒకప్పటి గురుకుల విద్యార్థే. మాజీ డీజీపీ మహేందర్? రెడ్డి కూడా గురుకులాల విద్యార్థే. గురుకులాల విద్యార్థులు ఎందరో ఉన్నతస్థాయికి వెళ్లారు.' అని సీఎం రేవంత్? రెడ్డి అన్నారు. రంగారెడ్డి జిల్లా చిలుకూరులో గురుకుల పాఠశాలను సీఎం రేవంత్? రెడ్డి సందర్శించారు. అనంతరం గురుకులాలు, సంక్షేమ హాస్టళ్లలో కామన్? డైట్?ను ప్రారంభించారు. ప్రైవేట్ స్కూళ్లు వచ్చాక కొంతవరకు గురుకులాల ప్రభావం తగ్గిందని సీఎం అన్నారు. గురుకులాల ప్రక్షాళన కోసం ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని సీఎం రేవంత్? రెడ్డి అన్నారు. పదేళ్లుగా బీఆర్?ఎస్? సర్కారు డైట్? ఛార్జీలు పెంచలేదని తెలిపారు. తాము అధికారంలోకి వచ్చాక గురుకులాల డైట్? ఛార్జీలు పెంచామని పేర్కొన్నారు. 40 శాతం డైట్? ఛార్జీలు, 200 శాతం కాస్మోటిక్? ఛార్జీలు పెంచడం చరిత్ర అని సీఎం అన్నారు. 16 ఏళ్లలో ఒక్కసారైనా కాస్మోటిక్? ఛార్జీలు పెంచలేదని మండిపడ్డారు. పారు. డైట్? ఛార్జీలు పెంచి విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందిస్తున్నామన్నారు. విద్యార్థులపై పెడుతున్న పెట్టుబడి ఖర్చు కాదని, భవిష్యత్తులో పునర్ ?నిర్మాణం కోసం పెట్టే ఖర్చు అని సీఎం రేవంత్? పేర్కొన్నారు.



## జమిలి ఎన్నికలకు మా పూర్తి మద్దతు

### ఎన్నికలు జరిగేది 2029లోనే : నారా చంద్రబాబునాయుడు

**అమరావతి, డిసెంబర్ 14:**
దేశంలో జమిలి ఎన్నికలపై ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు స్పందించారు. జమిలి అమల్లోకి వచ్చినా, ఎన్నికలు జరిగేది 2029లోనేనని స్పష్టం చేశారు. విజయవాడలో శనివారం చంద్రబాబు మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. ఒక దేశం, ఒకే ఎన్నిక విధానానికి ఇప్పటికే మా మద్దతు ప్రకటించామని వెల్లడించారు. వైసీపీ పబ్బం గడుపుకోవడానికి ఏదిపడితే అది మాట్లాడుతుందని ఆరోపించారు. వైసీపీ నేతలు ప్రజల్లో ఎప్పుడో విశ్వసనీయత కోల్పోయారని విమర్శించారు. వైసీపీ చేసే నాటకాలు చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని అన్నారు.రాష్ట్రంలో సుస్థిర ప్రభుత్వం కొనసాగుతుందని పేర్కొన్నారు. స్వర్ణాంధ్ర విజన్ 2047 డాక్యుమెంట్‌ను మరింతగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని, వర్సిటీలు, కళాశాలలు, పాఠశాలలో పాటు ప్రతిచోటా చర్చ జరగాలని కోరారు. విజన్ 2020 సాకారమైన తీరును నేటితరం తెలుసుకోవాలన్నారు. స్వర్ణాంధ్ర 2047 ఒకరోజు కోసం పెట్టి వదిలేసేది కాదని అన్నారు. భవిష్యత్ తరాల బాగుకోసం చేసే ప్రయత్నంలో అందరి భాగస్వామ్యం కావాలని, రేపటి తరం భవిష్యత్తు కోసమే విజన్ 2047అని తెలిపారు. సాగునీటి సంఘాలు, సహకార, ఇతరాత్ర ఎన్నికలు షెడ్యూల్ ప్రకారమే జరుగుతాయని వెల్లడించారు.

## త్వరలో 6వేల పోస్టులతో మరో మెగా డీఎస్సీ

### నిరుద్యోగులకు డిప్యూటీ సీఎం తీపి కబురు



**హైదరాబాద్, డిసెంబర్ 14:** నిరుద్యోగులకు తెలంగాణ డిప్యూటీ సీఎం, మంత్రి మల్లు భట్టి విక్రమార్క తీపి కబురు చెప్పారు. త్వరలోనే 6వేల పోస్టులతో మరో మెగా డీఎస్సీ వేస్తామని భట్టి విక్రమార్క ప్రకటించారు. ఈరోజు రాష్ట్రవ్యాప్త ఒకరోజు హాస్టల్ తనిఖీ కార్యక్రమంలో భాగంగా ఖమ్మం, మధిర, బోనకల్‌లోని సంక్షేమ, గురుకుల పాఠశాలలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా నేటి నుంచి రాష్ట్రవ్యాప్తంగా అన్ని సంక్షేమ వసతి గృహాల్లో కొత్త మెనూను అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మీడియాతో మాట్లాడారు. 10 సంవత్సరాలుగా మెస్, 16 సంవత్సరాలుగా కాస్మోటిక్స్ ఛార్జీలలో పెరుగుదల లేకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడ్డారని తెలిపారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే పెరిగిన ధరలకు అనుగుణంగా డైట్ ఛార్జీలను 40 శాతం, కాస్మోటిక్ ఛార్జీలను 200 శాతం పెంచామన్నారు. అలాగే త్వరలో 6వేల పోస్టులతో మరో మెగా డీఎస్సీ నోటిఫికేషన్ ఇస్తామన్నారు.

## ఐసీయూలో ఎల్‌కే అద్వానీ



**న్యూఢిల్లీ, డిసెంబర్ 14:** బీజేపీ అగ్రనేత, మాజీ ఉప ప్రధాని లాల్ కృష్ణ అద్వానీ ఆసుపత్రిలో చేరిన విషయం తెలిసిందే. శుక్రవారం రాత్రి అస్వస్థతకు గురికావడంతో కుటుంబ సభ్యులు ఆయన్ని ఢిల్లీలోని ఇంద్రప్రస్థ అపోలో ఆసుపత్రిలో చేర్పించారు. ప్రస్తుతం ఆయనకు ఐసీయూలో చికిత్స అందిస్తున్నట్లు అపోలో ఆసుపత్రి వైద్యులు తెలిపారు. డాక్టర్ వినిత్ సూరి సంరక్షణలో ఆయనకు చికిత్స చేస్తున్నట్లు వెల్లడించారు. ప్రస్తుతం అద్వానీ ఆరోగ్య పరిస్థితి నిలకడగానే ఉన్నట్లు తెలిపారు. ప్రస్తుతం అద్వానీ వయసు 97 ఏళ్లు. ఆయన గత కొంతకాలంగా వయో సంబంధిత అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. ఈ క్రమంలో ఈ ఏడాది జూన్, జులై, ఆగస్టు నెలల్లో పలుమార్లు అస్వస్థతతో ఆసుపత్రిలో చేరిన విషయం తెలిసిందే. తొలుత జూన్ 26న అద్వానీ అస్వస్థతకు గురికావడంతో కుటుంబ సభ్యులు ఆసుపత్రిలో చేర్పించారు. రెండు రోజుల చికిత్స అనంతరం ఆయన డిశ్చార్జ్ అయ్యారు. జులై 3న మరోసారి ఆయన అనారోగ్యం బారిన పడ్డారు. రాత్రి 9 గంటల ప్రాంతంలో కుటుంబ సభ్యులు ఆయన్ని ఎయిమ్స్‌కి తరలించారు. చికిత్స అనంతరం డిశ్చార్జ్ అయ్యారు.

## కాంగ్రెస్ నిర్లక్ష్యం గురుకుల పాలిట శాపం

### కనీసం నాణ్యమైన ఆహారాన్ని కూడా అందించలేరా..? : హరీశ్‌రావు

**తొలి సమయం హైదరాబాద్, డిసెంబర్ 14:** విద్యార్థుల ఆరోగ్యాలపై కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని, తద్వారా విద్యార్థులు ప్రాణాలు సంకటంగా మారాయని మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం.. గురుకుల విద్యార్థులకు శాపంగా మారిందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు ధ్వజమెత్తారు. వికారాబాద్ జిల్లా తాండూరు గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఫుడ్ పాయిజన్‌తో అనారోగ్యం పాలై నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థిని లీలావతిని హరీశ్‌రావు పరామర్శించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. వికారాబాద్ జిల్లా తాండూరు గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఈ నెల 10న కిచిడీ తిని 15 మంది విద్యార్థినులు అస్వస్థతకు గురయ్యారని తెలిపారు. మంచి ఆసుపత్రికి పంపకుండా హాస్టల్‌లో ఉంచి వారికి చికిత్స అందించారని పేర్కొన్నారు. నాలుగు రోజులు గడించినా అయినా వారు పూర్తి ఆరోగ్యవంతులు కాలేదు. విద్యార్థిని లీలావతిని నిమ్స్‌కు తరలించి చికిత్స అందిస్తున్నారని తెలిపారు. తోటి విద్యార్థులతో ఆడుతూ, పాడుతూ బడిలో పాఠాలు నేర్చుకోవాల్సిన ఆ చిన్నారి.. మౌనంగా ఇలా నిమ్స్ ఆసుపత్రి బెడ్‌పై ఉండటం చూస్తే మనసు కలిచివేస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ విద్యార్థిని త్వరగా కోలుకోవాలని దేవుడిని ప్రార్థిస్తున్నానన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యం అభం, శుభం తెలియని గిరిజన బిడ్డకు శాపంగా మారింది. తల్లిదండ్రులకు తీరని శోకాన్ని మిగుల్చుతున్నది అని హరీశ్‌రావు ఆవేదన వ్యక్తం చేశారు. వాంకిడి గురుకుల విద్యార్థులకు చికిత్స అందించడంలో జరిగిన వైఫల్యం ఇక్కడ కనిపిస్తున్నది. మొన్న శైలజ మృతికి ప్రభుత్వం కారణం అయ్యింది. ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాల్లో వరుస ఫుడ్ పాయిజన్లు జరిగి విద్యార్థులు ఆసుపత్రుల పాలవుతుంటే ప్రభుత్వం ఏం చేస్తున్నట్టు? రాష్ట్ర వ్యాప్తంగా కాదు, కనీసం సొంత జిల్లా ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాలను సైతం పట్టించుకోని నిర్లక్ష్యపు ముఖ్యమంత్రి ఈ రేవంత్ రెడ్డి. గురుకులాల్లో ఫుడ్ పాయిజన్ అభం శుభం తెలియని విద్యార్థులకు శాపం అవుతున్నదని ప్రాణాలను బలిగొంటుందని రాష్ట్ర ప్రభుత్వానికి ఎన్ని సార్లు చెప్పినా అర్థం కావడం లేదు అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

## మైనార్టీల పట్ల ఎటువంటి వివక్ష లేదు

### వారి అభివృద్ధికి అన్ని రకాల చర్యలు : కేంద్రమంత్రి కిరణ్‌రిజిజు

**న్యూఢిల్లీ, డిసెంబర్ 14:** మైనార్టీల పట్ల ఎటువంటి వివక్ష ప్రదర్శించడం లేదని, వారి అభివృద్ధికి అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు తెలిపారు. లోక్‌సభలో రాజ్యాంగంపై జరుగుతున్న చర్చలో మాట్లాడుతూ.. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత దేశంలో ప్రతి ఒక్కరికీ సమాన హక్కులు కల్పించడం జరిగిందన్నారు. ఫ్రాన్స్, స్పెయిన్, ఇండోనేషియా లాంటి దేశాల్లో ఉన్న ముస్లింలతో పోలిస్తే, భారత్‌లో ముస్లింలు బెటర్‌గా ఉన్నట్లు చెప్పారు. అందుకే పొరుగు దేశాల్లో ఉంటున్న ముస్లింలు కూడా ఆశ్రయం కోరుతున్నారని కేంద్ర మంత్రి తెలిపారు. ఇతర దేశాల్లో మైనార్టీలకు కల్పిస్తున్న ఓటింగ్ హక్కుల గురించి కూడా మంత్రి రిజిజు తెలిపారు. దేశం గురించి మాట్లాడే సమయంలో జాగ్రత్తగా ఉండాలని, ఎందుకంటే ప్రపంచవ్యాప్తంగా ఉన్న భారత ఇమేజ్‌పై ప్రభావం పడే అవకాశాలు ఉన్నట్లు పేర్కొన్నారు. తమ హక్కులను కాపాడుకునేందుకు మైనార్టీలకు న్యాయరక్షణ కల్పిస్తోందని మంత్రి రిజిజు తెలిపారు. ప్రజాస్వామ్య రంగంలో భారత్‌తో ఏ దేశాన్ని కూడా పోల్చలేమన్నారు. దేశ ఆర్థిక ప్రగతిలో చాలా గ్యాప్‌లు ఉన్నాయని, అందుకే ప్రధాని మోదీ వికసిత్ భారత్ నినాదాన్ని ఇచ్చినట్లు వెల్లడించారు. స్వాతంత్ర్యం వచ్చి ఇన్ని ఏళ్లు గడుస్తున్నా.. భారత్‌ను అభివృద్ధి దేశంగా ఎందుకు మార్చలేకపోయారని అడిగారు.

## రాజ్యాంగం స్థానంలో మనుస్మృతి ఉండాలి

### బీజేపీ రాజ్యాంగాన్ని రక్షిస్తాననడం విడ్డూరం

### లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ వ్యాఖ్యా

**న్యూఢిల్లీ, డిసెంబర్ 14:** రాజ్యాంగం స్థానంలో మనుస్మృతి ఉండాలని వీడీ సావర్కర్ చెబితే ఇప్పుడు బీజేపీ నేతలు రాజ్యాంగాన్ని రక్షిస్తామని అనడం విడ్డూరంగా ఉందని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు. రాజ్యాంగంపై లోక్‌సభలో జరుగుతున్న చర్చలో రాహుల్ పాల్గొన్నారు. రాజ్యాంగంలో అసలు భారతీయతే లేదనీ, దాని స్థానంలో మనుస్మృతి ఉండాలని ఆర్?ఎస్ఎస్, బీజేపీ సిద్ధాంతకర్త వీడీ సావర్కర్ చెప్పిన మాటలను రాహుల్ గుర్తు చేశారు. ఏకలవ్యుడి బొటనవేలిని ద్రోణుడు నరికించినట్లే అదానీ, అంబానీ లాభం కోసం చిన్న వ్యాపారుల వేలిని బీజేపీ కత్తిరించిందని రాహుల్ వ్యాఖ్యానించారు. అగ్నివీర్, ప్రశ్నపత్రాల లీక్‌ల ద్వారా యువత బొటనవేలిని కత్తిరించారని మండిపడ్డారు. మద్దతుధర కోసం ఉద్యమిస్తున్న రైతుల బొటనావేలిని కత్తిరించారని దుయ్యబట్టారు. సామాజిక, ఆర్థిక సమానత్వం లేకుంటే రాజకీయ సమానత్వం ఉండదని అంబేద్కర్ చెప్పారన్న రాహుల్, కులగణనతో సమానత్వం వైపు అడుగులేస్తామని తెలిపారు. మతం, జాతి, కులం, లింగం లేదా జన్మస్థలం ఆధారిత వివక్షను నిషేధించాలని రాజ్యాంగం చెబితే బీజేపీ మాత్రం విద్వేషాన్ని వ్యాప్తి చేస్తోందని తెలిపారు. మనుస్మృతి వంటి ప్రాచీన విధానాలతోనే దేశం నడవాలని బీజేపీ కోరుకుంటోందని ఆరోపించారు. రాజ్యాంగం గురించి, భారతదేశాన్ని ఎలా నడపాలని ఆర్ఎస్ఎస్ సుప్రీం లీడర్ సావర్కర్ భావించారో చెబుతూ నా ప్రసంగాన్ని ప్రారంభించాలనుకుంటున్నాను. "రాజ్యాంగంలో చెత్త విషయం ఏమిటంటే, దానిలో భారతీయత ఏమీ లేదు. మనుస్మృతి అనేది మన హిందూ దేశానికి వేదాల తర్వాత అత్యంత పూజనీయమైనది. మన ప్రాచీన కాలం నుంచి మన సంస్కృతి, ఆచారాలు, ఆలోచనలు, ఆచరణలకు ఆధారమైంది." ఇవి సావర్కర్ చెప్పిన మాటలు. సావర్కర్ తన రచనల్లో మన రాజ్యాంగంలో భారతీయత ఏమీ లేదని స్పష్టంగా చెప్పారు. రాజ్యాంగాన్ని మనుస్మృతితో భర్తీ చేయాలని ఆయన చెప్పారు. దానికి వ్యతిరేకంగానే మేం పోరాటం చేస్తున్నామన్నారు. మరోవైపు, భారత్‌లో అందరికీ సమాన ఓటు హక్కు ఉన్నప్పటికీ ఇక్కడ మైనారిటీలకు ఎలాంటి హక్కులు ఉండడం లేదని దుష్ప్రచారం చేయడం సరికాదని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరెన్ రిజిజూ విపక్షాలకు హితవు పలికారు.

# భారత్ మజ్దూర్ సంఘ్ జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక

## అధ్యక్షులుగా పసుల శ్రవణ్, కార్యదర్శిగా తొర్తి శ్రీనివాస్





**తొలి సమయం కరీంనగర్ 15:** భారత్ మజ్దూర్ సంఘ్ కరీంనగర్ జిల్లా నూతన కార్య వర్గాన్ని ఎన్నుకున్నారు.. శనివారం రోజున బిఎమ్ఎస్ కరీంనగర్ జిల్లా కార్యాలయంలో ముఖ్య నాయకుల, కార్యకర్తల సమావేశం జరిగింది. ఇట్టి సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన బిఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు కలాల్ శ్రీనివాస్ మాట్లాడుతూ జిల్లా లో అసంఘటిత రంగ కార్మికుల సంఖ్య అధికంగా ఉంటుందని, ప్రతి కార్మికునికి బిఎంఎస్ నాయకులు అండగా ఉండి వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలన్నారు. అనంతరం ప్రస్తుత జిల్లా కార్యవర్గం ను రద్దు చేస్తూ, నూతన కార్యవర్గం ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లాఅధ్యక్షులు పసుల శ్రవణ్ ,ఉపాధ్యక్షులుగా నోముల ప్రసాద్ ,గోవిందుల సతీష్ నక్క అరుణ్ కుమార్, ఎం రమణయ్య , జిల్లా కార్యదర్శి గా తొర్తి శ్రీనివాస్ , సహాయ కార్యదర్శులుగారామాంజనేయులు దేవరనేని మహేందర్ రావు, తాటికొండ తిరుపతి ,కర్ణకంటి సత్యం ,కోశాధికారి పోతరవేణ కుమార్ యాదవ్ ,కార్యాలయ కార్యదర్శి మాడిశెట్టి సునీల్ సభ్యులు గా టి శివ రామ కృష్ణ, తిరుపతి రెడ్డి, శ్రీనివాస్ లతో నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో బిఎంఎస్ జాతీయ కార్యవర్గ సభ్యుడు సుధీర్ కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షులు పప్పుల సురేష్, బీడీ మజ్దూర్ మహా సంఘ్ రాష్ట్ర కార్యదర్శి సిపివేరు కిష్టయ్య, బీడీ మజ్దూర్ మహా సంఘ్ జిల్లా కార్యదర్శి రేణికుంట శంకర్, కంది కొండాల్ రెడ్డి, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ కాలేజీకి వృద్ధురాలి మృతదేహం దానం..!

**- సమాజం పట్ల బాధ్యతను చాటుకున్న ప్రతినిధులు - గౌరవంగా స్వీకరించిన అనాటమీ విభాగం**

**తొలి సమయం,కరీంనగర్ డిసెంబర్, 14:** వైద్య కళాశాలకు ఓ వృద్ధురాలి మృతదేహాన్ని దానం చేసి సమాజం పట్ల బాధ్యతను చాటుకున్నారు ఈశ్వరకృప వృద్ధుల ఆశ్రమ ప్రతినిధులు. పెద్దపల్లి జిల్లా గోదావరిఖనిలో ఈ సంఘటన జరిగింది. వైద్య విద్యార్థులు ప్రయోగాలు చేసుకునేందుకు వీలుగా మృతదేహాన్ని సదాశయ ఫౌండేషన్, లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అనాటమీ విభాగంకు అప్పగించారు. ఆశ్రమ నిర్వాహకులు పీటి స్వామీ తెలిపిన వివరాల ప్రకారం...గోదావరిఖని వీర్లపల్లిలోని ఈశ్వరకృప వృద్ధుల ఆశ్రమంలో ఎన్రెడ్డి లక్ష్మీ (78) అనే కంటి చూపులేని వృద్ధురాలు గత 11నెలలుగా ఉంటోంది. రొడ్డుపక్కన దీనస్థితిలో ఉన్న ఈ వృద్ధురాలిని గుర్తించిన పోలీసులు , ఈ ఏడాది జనవరిలో ఈశ్వరకృప ఆశ్రమంలో చేర్పించారు. కండ్లు కనిపించని ఈ వృద్ధురాలిని ఆశ్రమ వ్యవస్థక అధ్యక్షుడు పిటీస్వామి అక్కున చేర్చుకున్నారు. అందరితో సరదాగా ఆశ్రమంలో ఉంటున్న వృద్ధురాలు, శనివారం తెల్లారుజామున మృతి చెందింది. కాగా, గతంలో సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నేత్ర, అవయవ, దేహదానంపై అవగాన కార్యక్రమం నిర్వహించగా, తన మరణానంతరం కూడా దేహదానం చేస్తానని ఆమె అంగీకారాన్ని తెలిపింది . వృద్ధురాలి కోరిక మేరకు సింగరేణి ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ కాలేజీకి శరీరదానం చేయడానికి ఆశ్రమ నిర్వాహకులు ముందుకు వచ్చారు. ముందుగా లక్ష్మీ పార్థివ దేహానికి ఆశ్రమంలోని వృద్దులు, నిర్వాహకులు ఘనంగా




నివాళుర్పించారు. అనంతరం ప్రత్యేక అంబులెన్స్ లో గోదావరిఖని సిమ్స్ మెడికల్ కాలేజీలోని అనాటమీ డిపార్ట్మెంట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కల్పనకు అప్పగించారు. ఈ సందర్భంగా అనాటమీ విభాగంలో లక్ష్మీ పార్ధీవ దేహానికి సదాశయ ఫౌండేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి సీహెచ్. లింగమూర్తి, కమాన్ పూర్ లయన్స్ క్లబ్ అధ్యక్షుడు సానా రామకృష్ణారెడ్డి, సదాశయ ఫౌండేషన్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి కె. ఎస్.వాసు, పట్టణ ప్రధాన కార్యదర్శి బోల్ల చంద్రశేఖర్, ప్రొఫెసర్లు, మెడికో స్టూడెంట్స్, సెక్యూరిటీ సిబ్బంది గౌరవ వందనం చేసి నివాళు లర్పించారు. అనంతరం వారు మాట్లాడారు. ఇప్పటి వరకు ఐదు పార్ధీవ దేహాలను సిమ్స్ మెడికల్ కాలేజీకి అందజేసినట్లు తెలిపారు. వైద్య పరిశోధనల కోసం, వైద్య విద్యార్థులకు నాలెడ్జ్ పెరిగేందుకు పార్ధీవ దేహాన్ని దానం చేయడానికి లక్ష్మీ చివరి కోరిక మేరకు ఆశ్రమ నిర్వాహకులు తీసుకున్న నిర్ణయాన్ని, ముందుండి కార్యక్రమాన్ని నిర్వహించిన సదాశయ ఫౌండేషన్, లయన్స్ క్లబ్ నిర్వాహకులను సిమ్స్ కాలేజీ అనాటమీ డిపార్ట్మెంట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కల్పన అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ డైరెక్టర్లు సత్తయ్య, సుంక లింగమూర్తి, బట్టల వెంకటయ్య, రామచంద్ర రావు, మాధవ రెడ్డి పాల్గొన్నారు. వృద్ధురాలి మృతదేహన్ని మెడికల్ కాలేజీకి దానం చేసిన ఆశ్రమ నిర్వాహకులను సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు టి.శ్రవణ్ కుమార్, కార్యదర్శి మేర్గు భిష్మాచారి, రామగుండం లయన్స్ క్లబ్ అధ్యక్షుడు పి.మల్లికార్జున్, కమాన్ పూర్ లయన్స్ క్లబ్ కార్యదర్శి నల్లవెల్లి శంకర్ తదితరులు అభినందించారు.

# ఎట్టకేలకు కోనోకార్పస్ చెట్లు తొలగింపు

**- 16వ వార్డులో ఇందిరమ్మ ఇళ్ల సర్వే - బాలికల సంక్షేమ హాస్టల్లో కామన్ హెల్త్ డైట్ మెనూ ప్రారంభం**

**- రెవిన్యూ డివిజనల్ అధికారి గణేష్ - మున్సిపల్ కమిషనర్ పి.శాంతికుమార్ పర్యవేక్షణలో**



**తొలి సమయం తొర్రూర్ డిసెంబర్ 14** తొర్రూరు మున్సిపల్ పరిధిలోని చింతలపల్లి రోడ్ లోని సంక్షేమ బాలికల హాస్టల్ లో శనివారం రోజున రెవిన్యూ డివిజనల్ అధికారి గణేష్ తొర్రూరు మున్సిపల్ కమిషనర్ శాంతి కుమార్ కామన్ డైట్ హెల్త్ మెనూ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రభుత్వం అందిస్తున్న నాణ్యమైన విద్యతోపాటు నాణ్యమైన భోజనం మరియు కామన్ హెల్త్ డైట్ మెనూ ను అందించాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న మెనూ ప్రకారం విద్యార్థులకు అందించాలని సూచించారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. అంతకముందు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వేను 16 వార్డ్ యందు చేస్తున్న వార్డ్ ఆఫీసర్లకూ పలు సూచనలు చేశారు .అనంతరం మెయిన్ రోడ్ డివైడర్ పైన ఉన్న క్రోనో కార్పస్ చెట్లను తొలగిస్తుండడంతో వాటి పనులను పర్యవేక్షించారు రోడ్డుపై ట్రాఫిక్ అంతరాయం కలగకుండా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ కట్టాస్వామి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ కేంద్ర మంత్రి ఈవీకేఎస్ ఇళంగోవన్ కన్నుమూత

**చెన్నై, డిసెంబర్ 14:** తమిళనాడు కాంగ్రెస్ నేత, మాజీ కేంద్ర మంత్రి ఈవీకేఎస్ ఇళంగోవన్ శనివారం కన్నుమూశారు. ఆయన వయసు 73 ఏళ్లు. స్వల్ప అనారోగ్యం కారణంగా ఆయన గత కొన్ని రోజుల నుంచి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. నవంబర్ 13వ తేదీన ఎంఐఓటీ హాస్పిటల్లో చేరారు. ఆయనకు భార్య, కుమారుడు ఉన్నారు. ఊపిరితిత్తుల ఇన్ఫెక్షన్తో బాధపడుతున్న ఆయన.. నెల రోజుల నుంచి చికిత్స తీసుకుంటున్నారు. 2023 ఫిబ్రవరిలో జరిగిన ఉప ఎన్నికల్లో .. ఈరోడ్ ఈస్ట్ నియోజకవర్గం నుంచి ఆయన అసెంబ్లీకి ఎన్నికయ్యారు. ఆయన కుమారుడు తిరుమగన్ ఇవెర మృతిచెందిన నేపథ్యంలో అక్కడ ఉప ఎన్నిక నిర్వహించారు. ద్రావిడ ఉద్యమ నేత పెరియార్ ఈవీ రామస్వామి సోదరుడి మనవడే ఇళంగోవన్. చిన్న వయసులోనే ఇళంగోవన్ రాజకీయ ఎంట్రీ చేశారు. 1984లో ఆయన తొలిసారి అసెంబ్లీకి ఎన్నికయ్యారు. 2004లో ఆయన లోక్సభకు ఎన్నికయ్యారు. మన్మోహన్ సింగ్ ప్రభుత్వంలో ఆయన కేంద్ర టెక్స్టైల్స్ శాఖ మంత్రిగా చేశారు.

## బాలికల గురుకుల పాఠశాలలో డైట్ మెనూ చాట్ ఆవిష్కరణ

- ఉన్న ఊరుకు కన్నతల్లి దండ్రులు,చదువు నేర్పిన బడికి, గురువులకు దేశానికి పేరు తేవాలి
- అడపిల్లలు ఇంటి దీపాలు
- ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్ రావు




**తొలి సమయం, మహబూబాబాద్ డిసెంబర్ 14:** ఆడపిల్లలు ఇంటికి దీపాలు అని అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్ రావు అన్నారు. జిల్లా కేంద్రంలోని సోషల్ వెల్ఫేర్ బాలికల గురుకుల పాఠశాలలో డైట్ మెనూ చాట్ ను ఆవిష్కరించారు. డైట్ కాస్మోటిక్ చార్జల పెంపు కార్యక్రమం లో పాల్గొన్నారు ఈ సందర్భంగా తక్కెళ్ళపల్లి రవీందర్ రావు మాట్లాడుతూ. ప్రభుత్వం సమకూర్చిన సౌకర్యా లను సద్వినియోగం చేసుకోవాలి అన్నారు. పుట్టిన ఊరు, చదివిన బడికి విద్యాబుద్ధులు నేర్పిన గురువులకు. తల్లిదండ్రు లకు దేశానికి పేరు ప్రఖ్యాతులు తేవాలని అన్నారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న బానోత్ రవికుమార్ జేరిపోతుల వెంకన్న గౌడ్. పుచ్చకాయల రామకృష్ణ గురుకుల పాఠశాల హెచ్ఎం ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు హాస్టల్ వార్డెన్ సిబ్బంది పాల్గొన్నారు.




## రేపు వన్నేషన్... వన్ ఎన్నికల బిల్లు

**న్యూఢిల్లీ, డిసెంబర్ 14:** దేశంలో జమిలి ఎన్నికల నిర్వహణకు సంబంధించి రూపొందించిన రెండు కీలక బిల్లులకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపిన విషయం తెలిసిందే. ఈ ముసాయిదా బిల్లులు ఈనెల 16వ తేదీన లోక్సభ ముందుకు రానున్నట్లు తెలిసింది. ఈ మేరకు అధికారిక వర్గాలను ఉటంకిస్తూ జాతీయ మీడియా పేర్కొంది. డిసెంబర్ 16న 'వన్ నేషన్ వన్ ఎలక్షన్ బిల్లు'ను లోక్సభలో ప్రవేశపెట్టనున్నట్లు సదరు వర్గాలు పేర్కొన్నాయి. కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ 129వ రాజ్యాంగ సవరణ బిల్లు కింద జమిలి బిల్లును ప్రవేశపెట్టనున్నట్లు వెల్లడించాయి. ఆ తర్వాత దీనిని చర్చ కోసం జాయింట్ పార్లమెంటరీ కమిటీకి పంపనున్నారు. దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల అసెంబ్లీలకు, లోక్సభకు, స్థానిక సంస్థలకు ఒకేసారి ఎన్నికలను నిర్వహించడమే జమిలి ఎన్నికల ప్రధాన ఉద్దేశం. వాస్తవానికి మన దేశంలో జమిలి ఎన్నికల నిర్వహణ కొత్తదేమీ కాదు. 1952లో తొలి సాధారణ ఎన్నికలు మొదలుకొని, 1967 వరకు లోక్సభకు, రాష్ట్రాల అసెంబ్లీలకు చాలావరకు ఒకేసారి ఎన్నికలు జరిగాయి. అయితే అనంతర కాలంలో సుస్థిర ప్రభుత్వాలు ఏర్పడకపోవడం, గడువుకు ముందే పలు రాష్ట్రాల శాసనసభలను బర్తరఫ్ చేయడం తదితర కారణాలతో జమిలి ఎన్నికలు పట్టాలు తప్పాయి. దీంతో లోక్సభ, అసెంబ్లీలకు వేర్వేరుగా ఎన్నికలు జరుపడం మొదలైంది.

## ఢిల్లీ పాఠశాలలకు బాంబు బెదిరింపులు

**ఆందోళన చెందిన విద్యార్థులు, తల్లిదండ్రులు**

**న్యూఢిల్లీ, డిసెంబర్ 14:** దేశ రాజధాని ఢిల్లీలో మరోసారి బాంబు బెదిరింపులు కలకలం రేపాయి. శుక్రవారం దాదాపు 30 పాఠశాలలకు బెదిరింపులు వచ్చిన విషయం తెలిసిందే. తాజాగా శనివారం ఉదయం కూడా పలు స్కూళ్లకు ఇలాంటి బెదిరింపులే వచ్చాయి. ఆర్కేపురం, వసంత్ కుంజ్ ప్రాంతాల్లోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్ సహా పలు పాఠశాలలు బెదిరింపులు వచ్చాయి. శనివారం ఉదయం 6:12 గంటల ప్రాంతంలో బెదిరింపు మెయిల్స్ వచ్చాయి. దీంతో అప్రమత్తమైన ఆయా పాఠశాలల యాజమాన్యం వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. రంగంలోకి దిగిన పోలీసులు పాఠశాలల వద్దకు చేరుకొని విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ సాయంతో పాఠశాలల ఆవరణల్లో తనిఖీలు చేశారు. అయితే, ఈ తనిఖీల్లో ఎలాంటి పేలుడు పదార్థాలూ లభించలేదు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు వెల్లడించారు. కాగా, స్కూళ్లలో బాంబులు ఉన్నాయంటూ బెదిరింపులు రావడంతో ఈ వారంలో ఇది మూడోసారి కావడం గమనార్హం. వరుస బెదిరింపులతో విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు.

# నియోజకవర్గంలో పలు కార్యక్రమాల్లో సుడిగాలి పర్యటనలో ఝాన్సీ రాజేందర్ రెడ్డి

- ప్రారంభోత్సవం, ఆశీర్వచనాలు, అనా ఆరోగ్య పీడితులకు ఆత్మీయ పలకరింపులు
- గత పాలకుల నిర్లక్ష్యం వలన పూడుకు పోయిన కాలువలు సొంత ఖర్చులతో మరమ్మత్తులు.. రైతులకు నీళ్లు అందజేత
- నియోజకవర్గం ను అన్ని విధాలుగా అభివృద్ధికి కంకణ బద్దు రాలిగా పనిచేస్తున్న ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి..
- పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి





**తొలిసమయం, తొర్రూరు డిసెంబర్ 14:**
పాలకుర్తి నియోజకవర్గం లో పలు కార్యక్రమాల్లో భాగంగా ఇంచార్జ్ శ్రీమతి ఝాన్సీ రాజేందర్ రెడ్డి సుడిగాలి పర్యటన చేశారు..ప్రారంభోత్సవాలు, నూతన వధూవరులను ఆశీర్వదిస్తూ. అనారోగ్య పీడితులను ఆత్మీయ పలకరింపులతో ముందుకు కదిలారు.. తొర్రూరు పట్టణ కేంద్రంలో గాంధీ హాస్పిటల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని అన్నారు ప్రభుత్వ ఏర్పడిన అనతికాలంలోనే ఆరోగ్యశ్రీ సేవలను పది లక్షలకు పెంచినట్టు తెలిపారు. తొర్రూరు ప్రజల అత్యవసర ఆరోగ్య పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని ఈ హాస్పిటల్ ను ఏర్పాటు చేసుకున్నామని అన్నారు హాస్పిటల్ నిర్వాహకులు ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి మెరుగైన సేవలు అందించాలని ఆదేశించారు. కోవిడ్ ఎలాంటి విపత్తుల పరిస్థితుల్లోతొర్రూర్ వైద్యుల పాత్ర చాలా గొప్పదని కొనియాడారు రాయపర్తి మండలం పెరికవేడు గ్రామానికి చెందిన పాత్రికేయులు బొమ్మెర అలివేలు యాదగిరి దంపతుల కుమార్తె తేజశ్రీ సిద్దార్థ ల వివాహానికి హాజరు అయ్యారు వధువరులకు ఆత్మీయంగా ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. తొర్రూరు పట్టణంలోని నూతన గణేష్ డెంటల్ హాస్పిటల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రజలు సుదీర్ఘ ప్రాంతాలకు వెళ్లకుండా డెంటల్ హాస్పిటల్ ఏర్పడడం సంతోషంగా ఉంది అన్నారు.. అదేవిధంగా ట్రీట్మెంట్కు కావలసిన ధరలు కూడా ప్రజలకు అనుకూలమైన ధరలతో అనుకూలంగా నిర్వాహకుల తీరు ఉండాలని అన్నారు. రాయపర్తి మండలం మైలారం గ్రామానికి చెందిన చిర్ర మల్లయ్య సతీమణి మాజీ టిసిసిబి డైరెక్టర్ చిర్ర ఉప్పలమ్మ కొద్దికంగా పక్షవాతంతో బాధపడుతుండగా ఆమెను ఇంటి వద్దకు వెళ్లి పరామర్శించారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.తర్వాత క్యాంపు కార్యాలయంలో శాతాపురం తొర్రూరు ఈరవెన్ను గ్రామాల కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తలతో జరిగిన సమీక్ష సమావేశంలో స్థానిక ఎన్నికల్లో గెలుపు సాధించడం కోసం దిశా నిర్దేశం చేస్తూ మాట్లాడారు.. కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో అభివృద్ధి సంక్షేమంతో పాటు ముఖ్యంగా పేదల సంక్షేమం కోసం చిత్త శుద్ధితో పనిచేస్తుందని అన్నారు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ ప్రజలకు అండగా నిలుస్తుందని అన్నారు ఉచిత బస్సు సౌకర్యంతో లక్షలాది మహిళలు సద్వినియోగం చేసుకుంటున్నారని అన్నారు 200 యూనిట్ల విద్యుత్తును ఉచితంగా ఇవ్వడం సర్వదా అభినందనీయం అన్నారు ఆరోగ్యశ్రీ ని ఐదు లక్షల నుండి పది లక్షలకు రూపాయలు పెంచి పేదోళ్లకు అక్కున చేర్చుకొని తన అంకితం బావాన్ని నిరూపించుకున్నది అన్నారు గతంలో నామమాత్రపు రుణమాఫీ చేసి రైతులకు మోసం చేసిందని అన్నారు రైతే రాజు అనే నినాదంతో కాంగ్రెస్ పార్టీ రెండు లక్షల రుణమాఫీ చేసిందని గుర్తు చేశారు సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి అవగాహనను పెంచాలన్నారు స్థానిక సంస్థల ఎన్నికల గెలుపు లక్ష్యంగా ప్రతి కార్యకర్త అంకితభావంతో పనిచేయాలని అన్నారు.. ఈ చిన్న అవకాశాన్ని వదులుకోకుండా స్థానిక పోరులో కాంగ్రెస్ జెండాను ఎగిరేయాలని అన్నారు పాలకుర్తి నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి తీరాలనే లక్ష్యంతో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఉత్సాహంగా పనిచేస్తున్నారని కష్టపడే ప్రతి కార్యకర్తకు భవిష్యత్తు ఉంటుందని అన్నారు నియోజకవర్గంలో రైతాంగానికి సాగునీరు అందించేందుకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టామని అన్నారు ప్రభుత్వం నీ సాగునీరు అందించే కాలువలను పట్టించుకోకపోవడంతో రైతులకు సరైన సమయంలో సాగునీరు అందలేదని అన్నారు కాలువల మరమ్మత్తులను గత పది ఏళ్లలో పట్టించుకోలేదని అన్నారు.

రైతులకు సకాలంలో నీరు అందించాలనే సంకల్పంతో సొంత ఖర్చులతో కాలువలను మరమ్మత్తుల చేసి ఇరువైపులా ఉన్న చెట్లను తొలగించి పూడికలను తీశామని తెలిపారు ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను జీర్ణించుకోలేకనే ప్రతిపక్ష పార్టీలు విమర్శలు చేస్తున్నాయని,వాటిని ఎప్పటికప్పుడు ఎండ గట్టాలని దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి గౌడ్ తొర్రూరు సొసైటీ చైర్మన్ గోనె మైసిరెడ్డి ఆయా గ్రామాల అధ్యక్షులు కసిరబోయిన కృష్ణమూర్తి చిలువేరు బాలరాజు బిర్రు సోమేశ్వర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ దేవస్థానమాజీ చైర్మన్ చిలువేరు కృష్ణమూర్తి యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు గోని మహేందర్ రెడ్డి దేవస్థాన మాజీ డైరెక్టర్ లోనె శ్రీనివాస్ మాజీ ఉపసర్పంచ్ మారుజోడు సంతోష్ మార్కెట్ డైరెక్టర్లు గోనె అశోక్ రెడ్డి పసులాది యాకయ్య నాయకులు గోనే కార్తీక్ రెడ్డి ఏలూరు యాకన్న చిలువేరు సంపత్ బంధువుల కొండయ్య అనుమల మధుకర్ రెడ్డిలతో పాటు ముఖ్య నాయకులు పాల్గొన్నారు





# విద్యార్థులతో కలిసి భోజనం చేసిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



**తొలి సమయం మహబూబాబాద్ డిసెంబర్ 14:**
రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పిల్లలకు అందించే డైట్, కాస్మోటిక్ చార్జీల పెంపు ప్రారంభోత్సవ కార్యక్రమం మరిపెడ గురుకుల సాంఘిక సంక్షేమ పాఠశాల కాలేజీలో జరిగింది.. ఈ పథకాన్ని ప్రారంభించిన రాష్ట్ర రెవెన్యూ హౌసింగ్ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి విద్యార్థులతో కలిసి భోజనం చేయడం అత్యంత ఆసక్తిని సంతరించుకున్నది. మంత్రితోపాటు ప్రభుత్వ విప్పు డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్ కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ ద్వైత్ కుమార్ సింగ్ ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ లు పాల్గొన్నారు



## రైలు మీదినుంచి వెళ్లినా బతికిపోయాడు

**రాయదుర్గం,డిసెంబర్ 14:** రాయదుర్గం పట్టణానికి చెందిన ఎనిమిదో తరగతి విద్యార్థి చావబోయి.. బతికిపోయాడు. పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న బాలుడు మంగళవారం అర్ధరాత్రి స్థానిక రైల్వేస్టేషన్ వద్దకు వెళ్లాడు. స్టేషన్‌కు కూతవేటు దూరంలో రైలు పట్టాలపై పడుకున్నాడు. బళ్లారి వైపు నుంచి గూడ్స్ రైలు వస్తుండటంతో ఆత్మహత్యకు సిద్ధమయ్యాడు. లోకో పైలెట్ గమనించి హారన్ కొట్టినా అలాగే రైలు పట్టాల నడుమ విద్యార్థి ఉండిపోయాడు. కానీ రైలు సమీపించగానే లేచి పట్టాల మధ్యలో పడుకున్నాడు. రైలు ముందుకు సాగిపోయింది. బాలుడు చనిపోయి ఉంటాడని భావించిన లోకో పైలెట్.. రైల్వేపోలీసులకు సమాచారం ఇచ్చారు. లొకేషన్‌ను షేర్ చేశారు. దీంతో పట్టాలను తనిఖీ చేసేందుకు గార్డ్ వాహనంలో గ్యాంగ్‌మెన్ వచ్చారు. అప్పటికి ఆ విద్యార్థి పట్టాలపై పడుకుని కనిపించారు. వెంటనే పట్టుకుని ఓబుళాపురం రైల్వేస్టేషన్లో అప్పగించారు. సిబ్బంది డయల్ 100కు ఫోన్ చేసి పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు కుటుంబ సభ్యులను పిలిపించి, కౌన్సెలింగ్ ఇచ్చి, విద్యార్థిని అప్పగించారు.

### 2047 విజన్ డాక్యుమెంట్

## ఒక చారిత్రాత్మక నిర్ణయం

**ఏపీ బీజేపీ రాష్ట్ర కార్యదర్శి రమేష్ నాయుడు**

**అమరావతి, డిసెంబర్ 14:** రాష్ట్రంలో కూటమి తరఫున సీఎం చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన 2047 విజన్ డాక్యుమెంట్ ఒక చారిత్రాత్మక నిర్ణయం అని ఏపీ బీజేపీ రాష్ట్ర కార్యదర్శి రమేష్ నాయుడు అన్నారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. ప్రజల అభిప్రాయాలకు అనుగుణంగా విడుదల చేశారని తెలిపారు. కూటమి మంచి ఆలోచనతో ముందుకు వెళ్తోందన్నారు. గతంలో జగన్మోహన్ రెడ్డి అసత్యపు పాలన, అవినీతి గొడుగు కింద రాష్ట్రంలో పాలన కొనసాగించారని విమర్శించారు. గతంలో సీఎం చంద్రబాబు విజన్ 2020 పెట్టారని.. గతంలో తాము విమర్శించాము కానీ అది 2020 విజన్ నిజం అని తెలుసుకున్నామని చెప్పుకొచ్చారు. 2047 ఆంధ్రప్రదేశ్ ఆర్థిక శక్తిగా ఎదగాలని కోరుకుంటున్నామన్నారు. సాగునీటి నుంచి వైద్యం వరకు ఏపీ అభివృద్ధి చెందిన లక్ష్యంతో చంద్రబాబు నాయుడు విజన్ 2047 ఏర్పడిందన్నారు. జగన్ ఇష్టానుసారంగా మాట్లాడకుండా ప్రతిపక్ష నాయకుడి హోదా కాపాడుకోవాలని హితవుపలికారు. ఏపీలో కావాల్సిన వనరులు ఉన్నాయన్నారు. ప్రజల అందరినీ దృష్టిలో పెట్టుకొని విజన్ 2047 తీసుకొచ్చారన్నారు. కేంద్రంలో మోడీ రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు అభివృద్ధిలో ముందుకు వెళ్తున్నారన్నారు. గతంలో వైసీపీ ప్రభుత్వం చీకటి జీవోలు ఇచ్చిందని విమర్శించారు. మాఫియా రాజ్యం పక్కకు వెళ్లి అధికార వికేంద్రీకరణ రాష్ట్రంలో జరుగుతోందన్నారు. ఏపీలో చక్కటి పాలన జరుగుతోందన్నారు. సాగునీటి సంఘాల ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం దూసుకెళ్తోందని ఏపీ బీజేపీ రాష్ట్ర కార్యదర్శి రమేష్ నాయుడు పేర్కొన్నారు.

## కూటమి ప్రభుత్వం ఎప్పుడూ రైతుల పక్షానే

**పౌర సరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్**

**అమరావతి,డిసెంబర్ 14:** కూటమి ప్రభుత్వం రైతుల సమస్యలను పరిష్కరిస్తూ.. అండగా ఉంటుందని ఏపీ పౌర సరఫరా శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. వైసీపీ నేతలపై ట్విట్టర్(ఎక్స్) వేదికగా తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎవరు రైతులకు భరోసాగా నిలుస్తున్నారో ప్రజలందరికీ తెలుసునని అన్నారు. వైసీపీ పాలనలో గత ఖరీఫ్ సీజన్లో డిసెంబర్ 13నాటికి- 9,40,936 మెట్రిక్ టన్నుల ధాన్యం మాత్రమే సేకరణ చేసిందని.. కూటమి ప్రభుత్వం ఈ ఖరీఫ్ సీజన్లో ఇప్పటి వరకూ 16,34,151 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించిందని వివరించారు. కలెక్టరేట్ల దగ్గరకు బస్తాలు మోసుకువెళ్లి వైసీపీ నేతలు ఫొటోషూట్ చేశారని విమర్శించారు. గత సీజన్లో గుంటూరు, విశాఖపట్నం, అనకాపల్లి, అనంతపురం, ప్రకాశం జిల్లాల్లో కనీసం సేకరణ ఎందుకు చేపట్టలేదని అన్నారు. కాగా.. ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత ధాన్యం కొనుగోలులో అనేక సంస్కరణలు తీసుకువచ్చినట్లు తెలిపారు. వైసీపీ ప్రభుత్వం రైతులకు బకాయిలు చెల్లించకుండా వారిని మోసం చేసిందని ఆయన ఆగ్రహించారు. గత ప్రభుత్వం చెల్లించాల్సిన బకాయిలను సైతం చంద్రబాబు సర్కారే చెల్లించినట్లు మంత్రి నాదెండ్ల వెల్లడించారు. ఈ ఏడాది సంక్రాంతి రాకముందే రైతులు కళ్లల్లో ఆనందం కనపడుతోందని మంత్రి చెప్పారు. రైతులకు అండగా నిలబడకపోతే రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన లక్షల కోట్ల బడ్జెట్ వృథాగా మారుతుందన్నారు. అందుకే వారిని ఆదుకునేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఎప్పుడూ రైతుల గురించే ఆలోచిస్తారని తెలిపారు. వారికి మంచి చేయాలనే ఉద్దేశంతో నిరంతరం కష్టపడుతున్నారని అన్నారు. వైసీపీ ప్రభుత్వంలో కంటే కూటమి ప్రభుత్వంలో ధాన్యం దిగుబడి అధికంగాఉందన్నారు. వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేస్తే ఎక్కువ మందికి ఉపాధి కల్పించే అవకాశం ఉంటుందన్నారు. ధాన్యం అమ్మకాల్లో రైతులు ఆందోళన చెందాల్సిన పని లేదని చెప్పారు. అలా ఆందోళన చెంది దళారులకు తక్కువ ధరకే విక్రయించవద్దని అన్నారు. రైతులకు కనీస మద్దతు ధర దక్కాల్సిందేనని అన్నారు. అందుకు ప్రభుత్వం అన్నీ చర్యలు చేపట్టిందని... ధాన్యంలో తేమ 20 శాతం వరకు ఉన్నా కొనుగోలు చేస్తున్నామని తెలిపారు. వర్షం వస్తే ధాన్యం తడిసిపోకుండా రైతులకు అందించేందుకు టార్పాన్లు సైతం మొదటిసారి అందుబాటులోకి తెచ్చామని చెప్పారు. మిల్లర్లకు ఇవ్వాల్సిన బకాయిలను చెల్లించామని అన్నారు.

# అన్ని సంక్షేమ హాస్టళ్లలో
# కామన్ డైట్ ప్లాన్ ప్రారంభం

**సంక్షేమ హాస్టళ్ల చరిత్రలో తొలిసారి డైట్ చార్జీలను 40 శాతం, కాస్మోటిక్ చార్జీలు 200% పెంచే విప్లవాత్మక నిర్ణయంలి**

**అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు**

**రాష్ట్ర రెవెన్యూ,హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**






**తొలి సమయం, ప్రధాన ప్రతినిధి మహబూబాబాద్ డిసెంబర్ 14:** రాష్ట్రంలోని అన్ని సంక్షేమ హాస్టల్లో ఒకే విధమైన డైట్ ప్లాన్ ను నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రారంభించారని, రాష్ట్రంలో గత పదేళ్లలో మొదటిసారిగా, సంక్షేమ హాస్టళ్ల చరిత్రలో మరెన్నడూ లేని విధంగాడైయిట్ చార్జీలను 40 శాతం, కాస్మోటిక్ చార్జీలు 200% పెంచుతూ ప్రభుత్వం విప్లవాత్మక నిర్ణయం తీసుకొని అమలుపరుస్తున్నామని, పెంచిన డైట్ ఛార్జీలలో భాగంగా రాష్ట్రంలోని ఎస్.సి, ఎస్.టి. బీసీ, మైనారిటీ సంక్షేమ హాస్టల్లో అధికారులు, ఇతర ప్రజా ప్రతినిధులు గురుకుల, రెసిడెన్షియల్ హాస్టళ్లను నేడు వ్యక్తిగతంగా సందర్శించి, అక్కడే విద్యార్థులతో కలసి భోజనం చేసి పరిస్థితులను స్వయంగా అంచనా వేయడం జరుగుతుందని,రాష్ట్రంలోని పాఠశాలలో 667.25 కోట్లతో మౌలిక సదుపాయాలను కూడా ప్రభుత్వం కల్పించింది.

హాస్టల్ల పనితీరును నిరంతరం పర్యేవేక్షించేందుకు ఆకునూరి మురళి అధ్యక్షతన స్టేట్ ఎడ్యుకేషన్ కమిషన్ కూడా ఏర్పాటుతోపాటు, రాష్ట్రంలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గం ఇంటిగ్రేటెడ్ హాస్టల్ నిర్మాణానికి కూడా శ్రీకారం చుట్టిందని. ఈ నేపథ్యంలో ప్రస్తుతం ఉన్న ఎస్సీ ఎస్టీ బీసీ, మైనారిటి హాస్టల్లో మరింత ప్రామాణికమైన ఆహారాన్ని అందించే కార్యక్రమంతో పాటు మెరుగైన విద్య బోధనా అవకాశాలను పెంపొందిం చడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ఆదేశాలతో రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగం మొత్తం రాష్ట్రంలోని అన్ని గురుకుల సంక్షేమ హాస్టల్లో ఈ పథకం అమలు చేస్తున్నారు.మరిపెడ తెలంగాణ సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల పాఠశాల, కాలేజ్ లో కామన్ డైట్ మెనూ ప్రారంభించి, విద్యార్థులతో కలిసి భోజనం చేసి సరదాగా మాట్లాడుతూ అందుతున్న సౌకర్యాల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం కాలేజీ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం కాలం పూర్తవుతున్న సందర్భంగా ఆరు గ్యారెంటీలు అభివృద్ధి పథకాలను అమలు చేస్తూ ప్రజల మన్ననలు పొందుతూ ప్రభుత్వం నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటుందన్నారు. జిల్లాలోని అర్హులైన ప్రతి ఒక్కరికి రెండు పడకల గదుల మంజూరు చేసి పేదరిక నిర్మూలనకు కృషి చేస్తూ పేదవాడి సొంత ఇంటి కలని నెరవేర్చడం జరుగుతుందన్నారు. జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల సర్వే జరుగుతుందని, ఇంటిగ్రేటెడ్ పాఠశాలల భవనం నిర్మాణానికి శంకుస్థాపన చేయడం జరిగిందని, గతంలో ఎన్నడూ లేని విధంగా జిల్లాను అభివృద్ధి చేస్తామని అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మరిపెడ ఆవరణంలో దంతాలపల్లి, సీరోలు, నరసింహులపేట మండలాలకు (మూడు) 108 వాహనాలను ప్రారంభించారు. టీజీ డబ్ల్యూ ఆర్ ఈఐఎస్ పాఠశాలను సందర్శించి పిల్లలతో ముచ్చటించారు అందుతున్న సేవలను వివరాలు అడిగి తెలుసుకున్నారు. క్షేత్రస్థాయిలో ప్రతి ఒక్కరికి విద్య, ఆరోగ్యం, పరిశుభ్రత పరిరక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా చర్యలు తీసుకొని ఆరోగ్య తెలంగాణగా, విద్య తెలంగాణగా గా రూపొందించడం కోసం చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్, మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అత్యంత ప్రాధాన్యత కల్పిస్తూ పేద విద్యార్థుల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతూ వారి అభ్యున్నతికి కృషి చేస్తుందని అన్నారు, విద్యార్థిని,విద్యార్థులు ఉన్నత చదువులతో ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్, అదనపు కలెక్టర్ రెవెన్యూ కే.వీర బ్రహ్మాచారి, మండల ప్రత్యేక అధికారి డాక్టర్ కిరణ్ కుమార్, సంబంధిత జిల్లా అధికారులు. విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



## రైతు అనే పేరు కూడా ఉచ్చరించే
# అర్హత జగన్‌కు లేదు

**రైతు ఆత్మహత్యల్లో మొదటి స్థానాల్లో నిలబెట్టిన ఘనత జగన్‌ది**

**మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి**

**అమరావతి, డిసెంబర్ 14:** వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డికి రైతు అనే పేరు ఉచ్చరించే అర్హత కూడా లేదని మాజీమంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు. రైతు ఆత్మహత్యల్లో రాష్ట్రాన్ని మొదటి స్థానానికి తీసుకెళ్లిన ఘనత జగన్‌దని విమర్శించారు. శనివారం నెల్లూరులో సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ... వ్యవసాయ శాఖను చంపేసి, సూక్ష్మ సేద్యం, పోషకాలు, ఇతరత్రా రైతు ప్రోత్సాహకాలు దూరం చేశారని ఆగ్రహించారు. జగన్ వల్ల వ్యవసాయ రంగం ఎంత నష్టపోయిందో పులివెందుల రైతులే చెబుతారని అన్నారు. వ్యవసాయ శాఖపై శ్వేతపత్రం విడుదలకు తాము సిద్ధం, జగన్ సిద్ధమా అని సవాల్ విసిరారు. స్వర్ణాంధ్ర విజన్ 2047 డాక్యుమెంట్‌లో వ్యవసాయానికి, రైతాంగానికి పెద్దపీట వేశామన్నారు. తాడేపల్లి ప్యాలెస్‌లో గోళ్లు గిల్లుకుంటూ కూర్చుని రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన జగన్ ఏనాడైనా వ్యవసాయ శాఖపై సమీక్ష జరిపారా అని ప్రశ్నించారు. ఏ2, ఏ2 వియ్యంకుడి సాయంతో రేషన్ బియ్యం విదేశాలకు పంపి కోట్లు దండుకోవటం ఒక్కటే జగన్ చేశారని ఆరోపించారు. దేశంలో రైతులపై తలసరి సగటు అప్పు రూ. 74500 ఉంటే.. ఏపీలో 2.45లక్షలు ఉండటానికి కారణం జగన్ కాదా అని సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ప్రశ్నించారు. మరోవైపు.. కూటమి ప్రభుత్వం రైతుల సమస్యలను పరిష్కరిస్తూ.. అండగా ఉంటుందని ఏపీ పౌర సరఫరా శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు.

వైసీపీ నేతలపై ట్విట్టర్(ఎక్స్) వేదికగా తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎవరు రైతులకు భరోసాగా నిలుస్తున్నారో ప్రజలందరికీ తెలుసునని అన్నారు. వైసీపీ పాలనలో గత ఖరీఫ్ సీజన్లో డిసెంబర్ 13నాటికి- 9,40,936 మెట్రిక్ టన్నుల ధాన్యం మాత్రమే సేకరణ చేసిందని.. కూటమి ప్రభుత్వం ఈ ఖరీఫ్ సీజన్లో ఇప్పటి వరకూ 16,34,151 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించిందని వివరించారు. కలెక్టరేట్ల దగ్గరకు బస్తాలు మోసుకువెళ్లి వైసీపీ నేతలు ఫొటోషూట్ చేశారని విమర్శించారు. గత సీజన్లో గుంటూరు, విశాఖపట్నం, అనకాపల్లి, అనంతపురం, ప్రకాశం జిల్లాల్లో కనీసం సేకరణ ఎందుకు చేపట్టలేదని అన్నారు.

# నేనెక్కడికీ పారిపోలేదు

**అసత్య వార్తాలపై స్పందించిన మోహన్‌బాబు**

**హైదరాబాద్, డిసెంబర్ 14:** మంచు మోహన్ బాబు అజ్ఞాతంలోకి వెళ్లిపోయారంటూ వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. జర్నలిస్టుపై దాడి ఘటనకు సంబంధించి హత్యాయత్నం కేసులో స్టేట్‌మెంట్‌ను రికార్డు చేసేందుకు పోలీసులు ప్రయత్నించగా మోహన్ బాబు కనిపించలేదని సదరు కథనాలు పేర్కొంటున్నాయి. ఈ నేపథ్యంలో అజ్ఞాతం వార్తలపై మోహన్ బాబు స్పందించారు. తాను ఎక్కడికీ పారిపోలేదని.. ఇంట్లోనే వైద్య సంరక్షణలో ఉన్నట్లు స్పష్టం చేశారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. 'నాపై తప్పుడు ప్రచారం చేస్తున్నారు. నా ముందస్తు బెయిల్ తిరస్కరించినట్లు వార్తలు వస్తున్నాయి. అందులో ఎలాంటి నిజం లేదు. నేను ఎక్కడికీ పారిపోలేదు. ప్రస్తుతం ఇంట్లో వైద్య సంరక్షణలో ఉన్నాను. వాస్తవాలు తెలుసుకోకుండా తప్పుడు వార్తలు రాయొద్దని మీడియాను కోరుతున్నాను' అంటూ ట్వీట్ చేశారు. ప్రస్తుతం ఈ ట్వీట్ వైరల్ అవుతోంది.

# నేటి నుంచి గ్రూపు-2 పరీక్షలు

**పూర్తి ఏర్పాట్లు చేసిన అధికారులు**

**తెలంగాణ వ్యాప్తంగా 1,368 పరీక్షా కేంద్రాలు**

**హైదరాబాద్, డిసెంబర్ 14:** రాష్ట్ర వ్యాప్తంగా రేపు, ఎల్లుండి గ్రూప్-2 పరీక్షలు నిర్వహించనున్నారు. ఈ పరీక్షల నిర్వహణకు సంబంధించి టీజీపీఎస్సీ అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. తెలంగాణ వ్యాప్తంగా 1,368 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈ పరీక్షలను ఓఎంఆర్ పద్ధతిలో నిర్వహించనున్నారు. 783 పోస్టుల భర్తీకి 2022 డిసెంబర్ 29న నోటిఫికేషన్ విడుదలైంది. పలు కారణాల వల్ల గ్రూప్-2 పరీక్ష వాయిదా పడుతూ వచ్చింది. ఎట్టకేలకు ఈ నెల 15, 16 తేదీల్లో పరీక్షలను నిర్వహించేందుకు సర్వం సిద్ధం చేశారు. పరీక్షకు హాజరయ్యే వారు హాల్ టికెట్‌తో పాటు ఇటీవల దిగిన పాస్ పోర్టు సైజు ఫొటో, ప్రభుత్వంచే జారీ చేయబడ్డ ఏదైనా గుర్తింపు కార్డు తీసుకురావాలని అధికారులు సూచించారు. ఇక మహిళా అభ్యర్థులకు మంగళసూత్రం, గాజుల వరకే అనుమతించనున్నారు. ఇతర ఆభరణాలు ఉంటే అనుమతించమని స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరూ చెప్పులే ధరించాలన్నారు. బెల్ట్‌లు, రిమోట్ కీస్‌కు అనుమతి లేదని తెలిపారు.

# తిరుమలలో భక్తుల రద్దీ

**ఒక్క రోజే స్వామివారిని దర్శించిన 63,722మంది భక్తులు**

**తిరుమల, డిసెంబర్ 14:**
తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతుంది. వివిధ ప్రాంతాల నుంచి వస్తున్న భక్తులు 7 కంపార్టుమెంట్లలో వేచియున్నారు. టోకెన్లు లేని భక్తులకు 9 గంటల్లో సర్వదర్శనం కలుగుతుందని టీటీడీ అధికారులు తెలిపారు. నిన్న 63,722 స్వామివారిని దర్శించుకోగా 22,225 తలనీలాలు సమర్పించు కున్నారు. భక్తులు సమర్పించుకున్న కానుకల ద్వారా హుండీకి రూ. 3.77 కోట్ల ఆదాయం వచ్చిందన్నారు. టీటీడీ 'డయల్ యువర్ ఈవో' కార్యక్రమం డిసెంబరు 28న ఉదయం 9 నుంచి 10 గంటల వరకు తిరుమల అన్నమయ్య భవనంలో నిర్వహిస్తున్నట్లు ఈవో శ్యామల రావు తెలిపారు. భక్తులు తమ సందేహాలను, సూచనలను ఫోన్ ద్వారా నేరుగా మాట్లాడి తెలుపవచ్చని, భక్తులు 0877-2263261 అనే నంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

## డిమాండ్ల సాధన కోసం
# రైతుల ఉద్యమబాట

**చలో ఢిల్లీ మార్చ్‌కు పిలుపు.. అడ్డుకున్న పోలీసులు**

**న్యూఢిల్లీ, డిసెంబర్ 14 :**
తమ డిమాండ్ల పరిష్కారానికై రైతులు మరోసారి ఉద్యమబాట పట్టారు. ఇవాళ మధ్యాహ్నం 'చలో ఢిల్లీ' మార్చ్‌ను ప్రారంభించారు. కనీస మద్దతు ధర సహా 11 డిమాండ్ల సాధన కోసం 101 మంది రైతులు ఈ మార్చ్‌లో పాల్గొన్నారు. అయితే, రైతులను శంభు సరిహద్దు వద్ద హర్యాణా పోలీసులు అడ్డుకున్నారు. రైతులపై బాష్పవాయువు, జల ఫిరంగులను ప్రయోగించారు. దీంతో సరిహద్దు వద్ద ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఇక రైతుల ఢిల్లీ చలో మార్చ్‌ను అడ్డుకోవడం ఇది మూడోసారి. డిసెంబర్ 6 నుంచి ఢిల్లీ వైపుకు వెళ్లేందుకు రైతులు ప్రయత్నించగా.. ఇప్పటికే ఆ ప్రయత్నాలను రెండుసార్లు పోలీసులు అడ్డుకున్న విషయం తెలిసిందే. దీంతో పోలీసుల తీరుపై రైతులు తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇక రైతుల ఢిల్లీ మార్చ్ నేపథ్యంలో హర్యాణా ప్రభుత్వం అప్రమత్తమైంది. ముందు జాగ్రత్త చర్యగా మొబైల్ ఇంటర్నెట్ సేవలను నిలిపివేసింది. శనివారం ఉదయం 6 గంటల నుంచి 17వ తేదీ అర్ధరాత్రి వరకూ సేవలు నిలిపివేస్తున్నట్లు ఓ ప్రకటనలో తెలిపింది. తాము పండించిన పంటలకు కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కావాలని రైతులు ప్రధానంగా కోరుతున్నారు. రుణ మాఫీ చేయాలని, రైతులు, రైతు కూలీలకు పెన్షన్ ఇవ్వాలని, విద్యుత్ చార్జీలు పెంచరాదని, రైతులపై పెట్టిన పోలీస్ కేసులు ఎత్తివేయాలని, 2021 లఖింపూర్ ఖీరి బాధితులకు న్యాయం చేయాలని, భూ సేకరణ చట్టం 2013ను పునరుద్ధరించాలని, ఆందోళనలో మరణించిన రైతుల కుటుంబాలకు నష్టపరిహారం అందజేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

## అమెరికాలో ఓపెన్‌ఏఐ
## మాజీ ఉద్యోగి సుచిర్ బాలాజీ ఆత్మహత్య

**న్యూఢిల్లీ, డిసెంబర్ 14:** భారత సంతతికి చెందిన ఓపెన్‌ఏఐ మాజీ ఉద్యోగి సుచిర్ బాలాజీ ఆత్మహత్య చేసుకున్నాడు. శాన్‌ఫ్రాన్సిస్‌కోలో 26 ఏళ్ల ఆ వ్యక్తి అనుమానాస్పద రీతిలో మరణించాడు. నగంరలోని బుచానన్ స్ట్రీట్ అపార్ట్‌మెంట్‌లో సుచిన్ బాలాజీ మృతదేహాన్ని గుర్తించారు. అతను సూసైడ్ చేసుకున్నట్లు మెడికల్ ఆఫీసర్ తెలిపారు. మరణం వెనుక ఎటువంటి ఆధారాలు లేవని పోలీసులు చెప్పారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌లో పేరుగాంచిన ఓపెన్‌ఏఐ సంస్థలో జరుగుతున్న అక్రమాలను సుచిర్ బాలాజీ వెలుగులోకి తెచ్చాడు.

TEL TEL RNI NO 12283 VEMULA AYODHYA RAMULU TOLI PODDU PUBLICATIONS AND PRINTERS GRAPHICS
H-NO 1-6-155/43/45/4 NANDI NAGAR POST: MANDAL DIST: MAHABUBABAD TELANGANA STATE INDIA PIN CODE 506 101